పాఠం 16

# దేవుని సేవ చేయాలన్న మీ నిర్ణయం

**మీరు దేవుని స్నేహితులు కావాలంటే మీరేమి చేయాలి? (1, 2)**

**మీరు దేవునికి మిమ్మల్ని మీరు ఎలా సమర్పించుకుంటారు? (1)**

**మీరు ఎప్పుడు బాప్తిస్మం తీసుకోవాలి? (2)**

**దేవుని ఎడల నమ్మకత్వం కల్గివుండడానికి మీరు బలాన్ని ఎలా పొందగలరు? (3)**

1. దేవుని స్నేహితులు కావాలంటే, మీరు బైబిలు సత్యాన్ని గూర్చిన మంచి జ్ఞానాన్ని సంపాదించుకోవాలి (1 తిమోతి 2:3, 4), మీరు నేర్చుకున్నవాటియందు విశ్వాసం ఉంచాలి (హెబ్రీయులు 11:6), మీ పాపాల గురించి పశ్చాత్తాపపడాలి (అపొస్తలుల కార్యములు 17:30, 31), మీ జీవిత విధానాన్ని మార్చుకోవాలి. (అపొస్తలుల కార్యములు 3:19, 20) ఆ తర్వాత దేవుని ఎడల మీకున్న ప్రేమ మిమ్మల్ని మీరు ఆయనకు సమర్పించుకొనేందుకు పురికొల్పాలి. అంటే దీని భావం మీరు వ్యక్తిగతంగా, స్వయంగా చేసుకునే ప్రార్థనలో ఆయన చిత్తాన్ని చేయడానికి మిమ్మల్ని మీరు ఆయనకు సమర్పించుకుంటున్నారని ఆయనకు తెల్పడం.—మత్తయి 16:24; 22:37.



2. మీరు దేవునికి సమర్పించుకున్న తర్వాత, బాప్తిస్మం తీసుకోవాలి. (మత్తయి 28:19, 20) బాప్తిస్మమనేది, మిమ్మల్ని మీరు యెహోవాకు సమర్పించుకున్నారని ప్రతి ఒక్కరికి తెలిసేలా చేస్తుంది. కాబట్టి బాప్తిస్మమన్నది, దేవుని సేవ చేయడానికి నిర్ణయించుకోగల్గిన వయస్సుగల వారికి మాత్రమే. ఒక వ్యక్తి బాప్తిస్మం తీసుకునేటప్పుడు, అతని మొత్తం శరీరం ఒక క్షణం పూర్తిగా నీళ్లలో ముంచబడాలి.*—మార్కు 1:9, 10; అపొస్తలుల కార్యములు 8:36.

3. మీరు సమర్పించుకున్న తర్వాత, మీరు మీ వాగ్దానానికి అనుగుణ్యంగా జీవించాలని యెహోవా నిరీక్షిస్తాడు. (కీర్తన 50:14; ప్రసంగి 5:4, 5) యెహోవా సేవచేయకుండా మిమ్మల్ని ఆపాలని అపవాది ప్రయత్నిస్తాడు. (1 పేతురు 5:8) కాని ప్రార్థనలో దేవునికి సన్నిహితమవ్వండి. (ఫిలిప్పీయులు 4:6, 7) ప్రతిరోజు ఆయన వాక్యాన్ని పఠించండి. (కీర్తన 1:1-3) సంఘంతో సన్నిహితంగా సహవసించండి. (హెబ్రీయులు 13:17) ఇవన్నీ చేయడం ద్వారా, దేవుని ఎడల నమ్మకత్వం కల్గివుండడానికి కావలసిన బలాన్ని మీరు పొందుతారు. అలా, దేవుడు మీ నుండి కోరుతున్నవాటిని మీరు నిరంతరం చేయగలరు!



---

* బాప్తిస్మం కొరకు సిద్ధపడడానికై, నిత్యజీవానికి నడిపించే జ్ఞానము అనే పుస్తకాన్ని లేక వాచ్ టవర్ బైబిల్ అండ్ ట్రాక్ట్ సొసైటీ ప్రచురించిన అలాంటిదే మరో పుస్తకాన్ని పఠించాలని సిఫారసు చేయబడుతోంది.